సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 | గురువారం 5 నవంబర్ 2026

బాలయ్య పిఏ లను.....వెంటాడేది వేటాడేది నేనే..!!

.....- కౌంటింగ్ ప్రక్రియలో నిజాయితీ ఉంటే సిసి ఫుటేజ్ లు బయట పెట్టండి-

..... వైఎస్ఆర్సిపి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి షాజియా, నియోజకవర్గ నాయకులు వేణు రెడ్డి.

హిందూపురం: నవంబర్ 4
సీమ వార్త.



ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏలను వెంటాడేది వేటాడేది నేనే వైసీపీ నాయకుడు వేణు రెడ్డి ఫైర్ .. బుధవారం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికా, నియోజకవర్గ నాయకులు వేణు రెడ్డి,చైర్మన్ అభ్యర్థి షాజియాలు మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియ నిజాయితిగా జరిగింటే సిసి టివి రికార్డింగ్ బయట పెట్టాలి. వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ దీపిక డిమాండ్.. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపల్ ఎన్నికల్లో కౌంటింగ్ ప్రక్రియ లో టిడిపి నాయకులు చొరబడి అక్రమాలకు పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. నా ఆరోపణలలో నిజం కాకపోతే వెంటనే కౌంటింగ్ ప్రక్రియ లో జరిగిన కౌంటింగ్ సరళిని సీసీటీవీ ఫుటేజ్ ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. హిందూపురంలో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాస్వామ్య బద్ధంగా జరగాల్సిన కౌంటింగ్ ప్రక్రియను అప్రజాసౌమ్యబద్ధంగా, దౌర్జన్యంగా, ఏకపక్షంగా నిర్వహించారని అధికారులపై మండిపడ్డారు. అంతేకాకుండా ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏలు కార్యకర్తలు నాయకులు కౌంటింగ్ ప్రక్రియను పోలీసులు, అధికారులు అడ్డం పెట్టుకొని కౌంటింగ్ లో అక్రమాలకు పాల్పడ్డారని వైఎస్ఆర్సిపి నాయకుడు వేణు రెడ్డి ఘాటుగా విమర్శించారు. రాజకీయ చరిత్రలో ఇలాంటి ఎన్నికలు ఎప్పుడు చూడలేదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అభ్యర్థులకు భయభ్రాంతులకు గురిచేసి కౌంటింగ్ లో అవకతవకలకు పాల్పడి అరాచకాలు, సృష్టించి వైఎస్ఆర్సిపి ఎన్నిక కాబడిన అభ్యర్థులకు నియామక పత్రాలను కూడా దౌర్జన్యంగా చింపివేయడం చాలా బాధాకరమని తెలిపారు.



35 ఏళ్ల కోటను బద్దలు కొట్టిన

వీర మహిళ..!!

12 వ డివిజన్ కార్పొరేటర్ గా శ్యామల విజయం పై సంబరాలు.

ఎమ్మెల్యే వెంకట ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టి సి వరుణ్ లకు అభ్యర్థి కృతజ్ఞతలు.

అనంతపురం నవంబర్ 4 సీమ వార్త.

అనంతపురం అర్బన్ 12వ డివిజన్ కార్పొరేటర్ గా జనసేన పార్టీ అభ్యర్థి శ్యామల అద్భుతమైన మెజారిటీ తో గెలుపొందారు, జనసేన నాయకులు సింగరాయని చైతన్య క్రిష్ణ మాట్లాడుతూ 12వ డివిజన్ నందు 35 ఏళ్ల కోటను బద్దలు కొట్టి అద్భుతమైన మెజారిటీతో మా అమ్మ శ్యామల గెలుపొందారన్నారు. 12వ డివిజన్ అభివృద్ధి మా లక్ష్యం, అందరినీ కలుపుకొని డివిజన్ అభివృద్ధి కొరకు ముందుకెళ్తానని తెలియజేశారు, ఈ గొప్ప విజయానికి కారణమైన 12వ డివిజన్ ప్రజలకు, మిత్ర బృందానికి, మరియు జనసేనపార్టీ జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ కి,అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కి ఎ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కి ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.









గెలుపుతో బాధ్యత పెరిగింది..!!

.....జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో జనసేన విజయ ప్రస్థానం.

.... పురం విజేతలతో... జనసేన జిల్లా సమన్వయకర్త నవీన్ నిచ్చల్.

హిందూపురం: నవంబర్ 4
సీమ వార్త.





మున్సిపల్ ఎన్నికల్లో శ్రీ సత్యసాయి జిల్లాలో కూటమి తరఫున విజయం సాధించిన జనసేన పార్టీ చైర్మన్ అభ్యర్థులు, కౌన్సిలర్ అభ్యర్థులకు జనసేన పార్టీ జిల్లా సమన్వయకర్త నవీన్ నిచ్చల్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నవీన్ నిశ్చల్ మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించిన చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులను ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా నవీన్ నిచ్చల్ పాటు, గెలుపొందిన కౌన్సిలర్లు మాట్లాడుతూ పదవులు అలంకారం కాదు. ప్రజాసేవే మా బాధ్యత.ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారానికి నిరంతరం మా గళం వినిపిస్తామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, జనసేన పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులుగా సేవలందిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో.హిందూపురం నియోజకవర్గ సమన్వయ కర్త ఆకుల ఉమేష్, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

రైలు చక్రాల కింద 3 ప్రాణాలు..!!

.....వేములపాడు రైల్వే గేట్ వద్ద విషాదం.

.....ఇద్దరు ఆడపిల్లలతో కలిసి ఓ తల్లి రైలు కింద పడి ఆత్మహత్య

.....మహిళతో పాటు ఇద్దరు చిన్నారులు మృతి

యాడికి నవంబర్ 04 (సీమ వార్త)







అనంతపురం జిల్లా యాడికి మండలం వేములపాడు రైల్వే గేట్ సమీపంలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. రైల్వే ట్రాక్‌పై ఒక మహిళతో పాటు ఇద్దరు చిన్నారులతో కలిసి మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది ఆత్మహత్య చేసుకున్న సమయంలో ఒక తల్లి కూతురు అక్కడికక్కడే మరణించగా మరో చిన్నారికి తీవ్ర గాయాలవ్వగా రాయల్ చెరువు ప్రభుత్వ ఆసుపత్రికిగా తరలించారు మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా చిన్నారి కూడా మృతి చెందింది మృతులు యాడికి మండలం పుప్పాల గ్రామానికి చెందిన ప్రతిష్ఠ (30), ఆమె ఇద్దరు కుమార్తెలు భావన (6), పల్లవి (4) ప్రతిష్ట భర్త అనిల్ గా గుర్తించినట్లు సమాచారం. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన ఎలా జరిగింది? ముగ్గురి మృతికి గల కారణాలేమిటి? అనే కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో పుప్పాల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

మున్సిపల్ చైర్మన్ లేఖపై ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించాలి:

వైసీపీ బీసీ నాయకుల డిమాండ్



ప్రొద్దుటూరు, నవంబర్ 4, (సీమవార్త): ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ పదవిని బీసీలకు కాకుండా ఓసీలకు కేటాయించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రభుత్వానికి లేఖ రాశారన్న అంశంపై నెలకొన్న వివాదానికి ఆధారాలతో ముగింపు పలకాలని వైసీపీ బీసీ నాయకులు కోరారు. వివాదాస్పద లేఖను ఫోరెన్సిక్ ప్రయోగశాలకు పంపి నిజానిజాలు నిర్ధారించాలని డిమాండ్ చేశారు. బుధవారం దొరసానిపల్లెలోని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. లేఖ ఫోర్జరీదని టీడీపీ నాయకులు చేస్తున్న వాదనలను వారు తప్పుబట్టారు. లేఖ నిజమైనదని తేలితే కూటమి బీసీ నాయకులు తమ వైఖరిని స్పష్టం చేయాలని, ఫోర్జరీ అని నిర్ధారణ అయితే తాము వైసీపీకి రాజీనామా చేసేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. కాణిపాకంలో ప్రమాణం చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బీసీల హక్కుల విషయంలో పార్టీ ప్రయోజనాల కంటే సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి భర్త మాట్లాడుతూ, తన భార్య ఐదేళ్లపాటు చైర్మన్‌గా కొనసాగడానికి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు సహకరించారని తెలిపారు. తమ కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పుడు, కుమారుడి వివాహ సమయంలోనూ ఆయన అండగా నిలిచారని గుర్తుచేశారు. సాధారణ టైలర్ కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పదవి కల్పించిన ఘనత రాచమల్లుదేనని పేర్కొన్నారు. ఆయన తమ కుటుంబ సభ్యుడితో సమానమని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు రాజకీయ పదవులతో పాటు విద్య, వైద్య రంగాల్లో అనేక అవకాశాలు కల్పించారని నాయకులు పేర్కొన్నారు. నేతన్న నేస్తం, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, నాడు-నేడు, వైద్య కళాశాలల ఏర్పాటు వంటి పథకాలను ప్రస్తావించారు. బీసీల సంక్షేమం, హక్కుల పరిరక్షణ విషయంలో పార్టీలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ శేఖర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు పిట్టా బాలాజీ, పిట్టా భద్రమ్మ, నాయకులు భీమునిపల్లె నాగరాజు, బండారు సూర్యనారాయణ, యాలం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓటర్లు ఆదరించాలి.....


అభివృద్ధికి పెద్దపీట వేసే అభ్యర్థులకే ఓటు వేయండి -- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాసేటి రామ్మోహన్.....



నంబులపూలకుంట: అక్టోబర్ 04 (సీమవార్త): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని ఓటర్లు రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని సత్యసాయి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు కాసేటి రామ్మోహన్ కోరారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే నాయకులను గుర్తించి తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నంబులపూలకుంట మండల కూటమి బీజేపీ జడ్పీటీసీ అభ్యర్థి కాసేటి శివమ్మ మాట్లాడుతూ, గురువారం జరగనున్న ఎన్నికల్లో మండల ప్రజలు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఓటు వేయాలని కోరారు. మండల సమస్యలపై అవగాహన ఉండి, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండలానికి సరైన పరిచయం లేని వ్యక్తుల మాటలు, హామీలకు ఆకర్షితులై ఓటు వేసి మోసపోవద్దని సూచించారు. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కసెట్టి రామ్మోహన్ తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ ప్రజలు 11 స్థానాలలో అవకాశం కల్పించారని రానున్న ఎన్నికలలో ఆ పార్టీ కేవలం ఏడు స్థానాలకే పరిమితమయ్యే అవకాశం ఉందని విమర్శించారు. గత అనుభవాలను ప్రజలు దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి సంక్షేమాన్ని ప్రాధాన్యత ఇచ్చే నాయకులకు మద్దతు తెలపాలి అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని రామ్మోహన పేర్కొన్నారు. నంబుల పులుకుంట మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి రాబోయే రోజులలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. గ్రామాలలో రహదారులు, త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యా,వైద్యం ఇతర మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాల్సింది ఉందని తెలిపారు.

గ్రామాభివృద్ధే నా లక్ష్యం.. ప్రజా సేవే నా ధ్యేయం :

టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి దాదిరెడ్డి అరుణ,



నల్లమాడ:నవంబర్04 (సీమ వార్త): మండలంలోని గోపేపల్లి పంచాయతీలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దాదిరెడ్డి సాంబశివారెడ్డి సతీమణి దాదిరెడ్డి అరుణ అను నన్ను గురువారం జరుగునున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుకే వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటరు మహాశయులకు ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి దాదిరెడ్డి అరుణ మాట్లాడుతూ...మన గ్రామ అభివృద్ధి చెందాలంటే, ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే, పంచాయతీ అభివృద్ధి కోసం,ప్రతి ఇంటి సంక్షేమం కోసం,ప్రజల సమస్యల పరిష్కారం కావాలంటే తమ అమూల్యమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకొని నిజాయితీ నిబద్ధత తో గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తానంటున్న నన్ను గెలిపించాలని ఆమె సూచించారు.దీంతో గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యిస్తూ...ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకు తమ జీవితాన్ని అంకితం చేస్తానన్నారు. కావున ప్రతి ఓటరు తమ ఓటుకు హక్కు ద్వారా సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

ఎన్నికల వేళ జిల్లావ్యాప్తంగా పోలీసుల పహారా.. డ్రోన్లతో నిఘా




కడప, నవంబర్ 4, (సీమవార్త): వైఎస్సార్ కడప జిల్లాలో గురువారం నిర్వహించనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ విస్తృత భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లావ్యాప్తంగా 2,350 మందికి పైగా పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. ప్రతి ఓటరు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల విధుల కోసం ఇద్దరు అదనపు ఎస్పీలు, తొమ్మిది మంది డీఎస్పీలు, 47 మంది సీఐలు, 71 మంది ఎస్ఐలు, 341 మంది హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు, 1,036 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, 366 మంది హోంగార్డులు, 251 మంది ఏఆర్ సిబ్బందితో పాటు ఏపీఎస్పీకి చెందిన తొమ్మిది ప్లాటూన్ల బలగాలను నియమించినట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించనున్నట్లు ఎస్పీ తెలిపారు. సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ కేంద్రాలకు అనుసంధానించి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల నేపథ్యంలో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163, పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలులో ఉంటాయని స్పష్టం చేశారు. పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ఓటు హక్కు లేని ఇతర ప్రాంతాల వ్యక్తుల ప్రవేశాన్ని నిషేధించినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగుల ఆరోగ్యమే సంస్థకు బలం.. పోషకాహారంపై ప్రత్యేక అవగాహన



ప్రొద్దుటూరు, నవంబర్ 4, (సీమవార్త): విధి నిర్వహణలో చురుకుదనం, పనితీరు మెరుగుపడాలంటే ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండటం ఎంతో అవసరమని న్యూట్రిషనిస్ట్ ప్రవీణ్ పేర్కొన్నారు. బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు--2026 సందర్భంగా బుధవారం ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపోలో ఉద్యోగులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిపో గ్యారేజీలోని ఎం.ఎఫ్. గదిలో ఉదయం 8 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రవీణ్ పాల్గొని ఆరోగ్య పరిరక్షణకు పాటించాల్సిన పలు సూచనలు, సలహాలను సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా సమతుల్య ఆహారం తీసుకోవడం, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను రోజువారీ భోజనంలో చేర్చుకోవడం, సమయానికి ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా శారీరక దృఢత్వం కోసం వ్యాయామం, నడక వంటి అలవాట్లను దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిడిని తగ్గించుకోవడంతో పాటు తగిన విశ్రాంతి తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని వివరించారు. ప్రస్తుత జీవన విధానంలో ఆహారపు అలవాట్లలో మార్పులు, శారీరక శ్రమ తగ్గడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని, వాటిపై ముందుగానే అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ బాధ్యతలతో పాటు విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో మేనేజర్ గంగాధర్‌తో పాటు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరాములపేట ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల నాణ్యతపై రాష్ట్ర బృందం పరిశీలన



ప్రొద్దుటూరు, నవంబర్ 4, (సీమవార్త): పట్టణంలోని శ్రీరాములపేట పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, ఆరోగ్య కార్యక్రమాల అమలుతీరును రాష్ట్ర సమీక్షా మిషన్ బృందం పరిశీలించింది. జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ నేతృత్వంలో వచ్చిన బృందం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను తనిఖీ చేసి, వాటి పనితీరును సమీక్షించింది. ఇందులో భాగంగా ఈ-ఔషధి, ఈహెచ్ఆర్, హెచ్ఎంఐఎస్ వ్యవస్థల నిర్వహణ, టీకాల నిల్వ, మందుల గది, వార్డులు, ప్రయోగశాల, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, రోగులకు కల్పిస్తున్న వసతులు, క్షయ వ్యాధి కేసుల నమోదు, వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన నివేదికలు, రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్లు డాక్టర్ శిరీష, డాక్టర్ సౌజన్యలక్ష్మి, డీపీఎంఓ డాక్టర్ తాహ, ఎస్‌వో రమేష్ రెడ్డి, ఎన్‌టీఈపీ ఏపీఓ రవీంద్రకుమార్, వైద్యాధికారి డాక్టర్ భరత్ నారాయణ, డీపీఓ నారాయణ, రాజశేఖర్, కరీముల్లా, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, టీబీ సూపర్‌వైజర్ రాజారత్నం, డీఈఓ వినయ్‌తో పాటు ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనల పరిధిలోనే టపాసులను విక్రయించాలి

డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వీరనణాల శివకుమార్



పులివెందుల నవంబర్ 4 (సీమ వార్త): ప్రభుత్వ నిబంధనల పరిధిలోని టపాసులను విక్రయించాలని ఆ మేరకు అధికారులు చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ విజ్ఞప్తి చేశారు. జమ్మలమడుగు లో స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ దీపావళి పండుగను ఆసరగా చేసుకుని టపాసు దుకాణాలు యాజమాన్యాలు ప్రజలకు అధిక ధరలు టపాసులు ప్రతి ఏడాది అమ్ముతున్నారు అన్నారు.ఈ ఏడాది కూడా అధిక ధరలకు టపాసులు అమ్మకుండా సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ఎం ఆర్ పి ధరలకు అమ్మాలని తెలిపారు.ముఖ్యంగా జీఎస్టీ బిల్లు లు గాని ప్రజలకు కొన్న సరుకుకు దుకాణాలు యజమానులు బిల్లులు ఇవ్వాలని అన్నారు., టపాసు దుకాణాలు ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేయాలని,తాత్కలికంగా ప్రాథమిక చికిత్స కేంద్రం వంటివి ఏర్పాటు చేయాలని.ఇవేవీ పాటించని దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి అరుణ్ జిల్లా నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

12వ వార్డులో అంబరాన్నంటిన సంబరాలు

మంగపట్నం లక్ష్మీదేవి దంపతులకు ఘన సత్కారం

ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో రికార్డు విజయం



తాడిపత్రి నవంబర్ 4 సీమవార్త : తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మంగపట్నం లక్ష్మీదేవి 1045 అత్యధిక మెజారిటీతో రికార్డు విజయం సాధించడంతో ఆ వార్డులో సంబరాలు అంబరాన్నంటాయి.లక్ష్మీదేవి విజయం సాధించిన అనంతరం ఆమె నివాసం వద్ద స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. మంగపట్నం లక్ష్మీదేవి, లక్ష్మీనారాయణ (లచ్చి) దంపతులకు పూలదండలు వేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని, బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. వార్డు అంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మంగపట్నం లక్ష్మీదేవి మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి అత్యధిక మెజారిటీతో గెలిపించిన 12వ వార్డు ప్రజలకు, తనకు అవకాశం కల్పించిన జేసీ ఫ్యామిలీకి, సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన విజయం ప్రజల విజయమని, వార్డులోని ప్రతి సమస్యను తన సొంత సమస్యగా భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, వార్డు కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని లక్ష్మీదేవి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

సైకిల్ గుర్తుకు ఓటు వేయండి.... అభివృద్ధి కి పాటు పడండి.

:-జడ్పీటీసీ అభ్యర్థి కేశవయ్య.





పెనుకొండ నవంబర్ 4సీమవార్త. సైకిల్ గుర్తు కు ఓటు వేసి అభివృద్ధి కి పాటు పడాలని జడ్పీటీసి అభ్యర్థి యశోదకేశవయ్య అన్నారు.గురువారం జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసి ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ టీడీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. మంత్రి సవితమ్మ అండతో మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు.కూటమి ప్రభుత్వాని ప్రజలు అండగా నిలవాలని తెలిపారు.పింఛన్లు, తల్లికి వందనం వంటి సూపర్ సిక్స్ వంటి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు దే నన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ప్రతి కుటుంబాని అందుతున్నాయన్నారు. మంత్రి సవితమ్మ సహకారం తో మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు.

కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలి.....

జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం.....

ఎన్నికల పరిశీలకులు బండారు మనోహర్ నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ దండే రవిశంకర్....



నంబులపూలకుంట: నవంబర్ 4 (సీమవార్త): నంబులపూలకుంట మండలంలో నేడు జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఎన్నికల పరిశీలకులు బండారు మనోహర్ నాయుడు, ఎన్.పి.కుంట మండల టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ శంకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నంబులపూలకుంటలోని టీడీపీ నాయకుడు దండే రవిశంకర్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు బండారు మనోహర్ నాయుడు మాట్లాడుతూ.. నంబులపూలకుంట మండల పరిధిలో ఒక జడ్పీటీసీ, తొమ్మిది ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరఫున పోటీ చేస్తున్న జడ్పీటీసీ అభ్యర్థి కసేటి శివమ్మతో పాటు అన్ని ఎంపీటీసీ స్థానాల అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి.. మృతుడి వివరాల కోసం అధికారుల అన్వేషణ

ప్రొద్దుటూరు, నవంబర్ 4, (సీమవార్త): ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ నెల 1వ తేదీన అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన ఆయనకు వైద్యులు చికిత్స అందించినప్పటికీ ఆరోగ్యం కుదుటపడకపోవడంతో బుధవారం మృతి చెందాడు. మృతదేహాన్ని ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. మృతుడి కుటుంబ సభ్యులు, బంధువుల వివరాలు తెలియకపోవడంతో వారి ఆచూకీ కోసం అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు లేదా ఆయన కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని గుర్తించి, స్వాధీనం చేసుకోవాలని కోరారు.

ఎన్నికల అక్రమాలపై విచారణకు సిద్ధమా

. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి రాచమల్లు సవాల్

ప్రొద్దుటూరు, నవంబర్ 4 (సీమవార్త): స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్య విలువలను పక్కనపెట్టి అధికార బలంతో కూటమి నాయకులు గెలుపొందారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. ప్రజల మద్దతుతో సాధించిన విజయాలకే సంబరాలు చేసుకోవాలని, అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని పొందిన విజయాలను ప్రజాస్వామ్య విజయాలుగా చెప్పుకోవడం హాస్యాస్పదమని విమర్శించారు. బుధవారం స్థానిక దొరసానిపల్లెలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అడుగడుగునా ప్రజాస్వామ్య ఉల్లంఘనలు జరిగాయని రాచమల్లు ఆరోపించారు. ప్రతిపక్ష అభ్యర్థుల నామినేషన్ పత్రాలను చింపివేయడం, నామినేషన్ల పరిశీలనకు ఆటంకాలు కల్పించడం, అభ్యర్థుల ప్రమేయం లేకుండానే ఉపసంహరణలు చేయించడం, ఎన్నికలకు ముందు బైండోవర్లు చేయడం వంటి చర్యలతో ప్రతిపక్షాలను పోటీకి దూరం చేసే ప్రయత్నం చేశారని అన్నారు. పోలింగ్ సమయంలో దాడులు, హింస, ఓటర్లపై దౌర్జన్యాలు, రిగ్గింగ్‌కు పాల్పడటమే కాకుండా ఓట్ల లెక్కింపు సమయంలోనూ గందరగోళం సృష్టించారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం, స్థానిక ఎమ్మెల్యే,



పోలీసు వ్యవస్థ, అధికార యంత్రాంగం అనే ఐదు శక్తులు కలిసి పనిచేశాయని, వీటి సహకారంతోనే కూటమి విజయాలు సాధించిందని ఆరోపించారు. ఇలాంటి విజయాలను ప్రజాస్వామ్య విజయాలుగా పరిగణించలేమని పేర్కొన్నారు. 2029లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థకు తిరిగి పూర్వవైభవం వస్తుందని అన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ఐదేళ్లపాటు పదవుల్లో కొనసాగాల్సి ఉంటుందని, ప్రస్తుత ఎన్నికల్లో గెలిచిన వారి పదవీకాలం 2029 జూన్ వరకే ఉంటుందని, అనంతరం వాటిని రద్దు చేయిస్తామని వ్యాఖ్యానించారు. బీసీలకు దక్కాల్సిన మున్సిపల్ చైర్మన్ పదవిని ఓసీలకు కేటాయించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి లేఖ రాశారంటూ తాను చేసిన ఆరోపణలను తప్పుదోవ పట్టించేందుకే ఆ లేఖ ఫోర్జరీదని ప్రచారం చేస్తున్నారని రాచమల్లు అన్నారు. ఎమ్మెల్యే రాసిన అనేక లేఖలు మున్సిపల్ పాలకవర్గం వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. వివాదాస్పద లేఖపై తన సంతకం లేదని ఎమ్మెల్యే తన మనుమలు, మనుమరాళ్లపై ప్రమాణం చేయాలని, లేదంటే పోలీసులకు ఫిర్యాదు చేసి విచారణకు సిద్ధపడాలని సవాల్ విసిరారు. లేఖను తాను ఫోర్జరీ చేసినట్లు భావిస్తే 465 సెక్షన్ కింద, ఫోర్జరీ పత్రాన్ని నిజమైనదిగా ఉపయోగించినట్లు భావిస్తే 471 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత పత్రాలను ఫోరెన్సిక్ ప్రయోగశాలకు పంపి సంతకాల ప్రామాణికతను నిర్ధారించాలని కోరారు. ఫోరెన్సిక్ పరీక్షలో లేఖపై ఉన్న సంతకం నిజమైనదని తేలితే తానే కేసు నమోదు చేయిస్తానని స్పష్టం చేశారు. ఈ రెండు చర్యలకు ఎమ్మెల్యే ముందుకు రాకపోతే తప్పు చేసినట్లు భావించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ శేఖర్ యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్, మాజీ కౌన్సిలర్లు పిట్టా బాలాజీ, పిట్టా భద్రమ్మ, వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం సభ్యుడు మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి, నాయకులు భీమునిపల్లె నాగరాజు, బండారు సూర్యనారాయణ, యాలం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆహార వృథాను అరికడదాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో భాగంగా పులివెందులలో అవగాహన కార్యక్రమం



పులివెందుల, నవంబర్ 04,(సీమ వార్త) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు నవంబర్ 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు లో భాగంగా బుధవారం పులివెందుల మోటారు వాహనాల తనిఖీ అధికారి కార్యాలయంలో సుస్థిర ఆహార వ్యవస్థలుఅనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటారు వాహనాల తనిఖీ అధికారి మాట్లాడుతూ, ఆహారాన్ని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. ఆహార ఉత్పత్తికి నీరు, భూమి, విద్యుత్, రైతుల శ్రమ అవసరమని, ఆహారాన్ని వృథా చేయడం వల్ల సహజ వనరులు కూడా వృథా అవుతాయని వివరించారు. ప్రతి ఒక్కరూ స్థానికంగా లభించే పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాలు మరియు కాలానుగుణ ఆహార పదార్థాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఒకసారి ఉపయోగించి పారవేసే ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు, వాటర్ బాటిళ్లకు బదులుగా పునర్వినియోగ పాత్రలు, స్టీల్ వాటర్ బాటిళ్లు ఉపయోగించాలని తెలిపారు. మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవాలని, ఆహార వృథాను నివారించి భావితరాలకు సహజ వనరులను సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, డ్రైవర్లు, వాహనదారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.“ఆహారాన్ని ఆదా చేద్దాం -- పర్యావరణాన్ని కాపాడుదాం.

ధర్మవరం మున్సిపల్ ఎన్నికలలో విజయదుందుభి మోగించిన జనసేన పార్టీ .



ధర్మవరం నవంబర్ 4 సీమ వార్త ;ధర్మవరం మున్సిపాలిటీలో జనసేన పార్టీ కౌన్సిలర్లు నలుగురు ఘన విజయం సాధించారు .ఇందులో లింగం శెట్టి సుధా 25 వ వార్డు, యంగల శెట్టి విజయలక్ష్మి-26వ వార్డ్, కణం జయమ్మ 34వ వార్డు, కోటిరెడ్డి రాజారెడ్డి 39 వ వార్డు నుంచి మంచి మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంతటి ఘన విజయానికి సహాయ సహకారాలు అందించిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కు పట్టణ ప్రజలకు, వార్డు ప్రజలకు, సహకరించిన నాయకులకు కార్యకర్తలకు గెలుపొందిన కౌన్సిలర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సాహితీ కి కృతజ్ఞతలు.



పెనుకొండ నవంబర్ 4 సీమవార్త. ఇటివల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 13 వ వార్డులో విజయం సాధించిన సాహితీ కు ఆర్య వైశ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయాలలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని తెలియజేశారు. ప్రజలకు వెన్నంటి ఉండి వారి మన్ననలు పొందాలని తెలియజేశారు.కౌన్సిలర్ సాహితీ మాట్లాడుతూ ప్రజలతో మమేకమౌతూ ప్రజల వెన్నంటి ఉండి, నిరంతరం వారికి ప్రజాసేవ చేస్తానన్నారు. మంత్రి సవితమ్మ ప్రజలకు సేవ చేసేందుకు ఈ అవకాశం ఇచ్చినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలయజేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు డిఎస్పిలి

పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

37 పోలింగ్ కేంద్రాలు.. ఎనిమిది రూట్లుగా విభజన

150 మంది పోలీసు సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు



టి సుండుపల్లి నవంబర్ 4సీమ వార్త మండలంలో నవంబర్ 5న జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు డీఎస్పీ వెంకటరామయ్య తెలిపారు. మండలంలోని 37 పోలింగ్ కేంద్రాలను ఎనిమిది రూట్లుగా విభజించి పోలీసు నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఎన్నికల బందోబస్తు కోసం ఎనిమిది మంది ఏఎస్సైలు, నలుగురు ఎస్సైలు, ముగ్గురు సీఐలతో కలిపి మొత్తం 150 మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ఠ భద్రత కల్పించడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తారని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ సురేష్ రెడ్డి, ఎస్సై అమర్నాథ్ రెడ్డి తెలిపారు.

విజేకు జేజేలు.



పెనుకొండ నవంబర్ 4 సీమవార్త. ఇటివల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 21 వ వార్డులో విజయం సాధించిన దారపనేని రామలింగ కు స్నేహితులు శాలువా కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయాలలో ఇలాగే ముందుకు సాగుతు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని తెలియజేశారు. ప్రజలకు వెన్నంటి ఉండి వారి మన్ననలు పొందాలని తెలియజేశారు.కౌన్సిలర్ రామలింగ మాట్లాడుతూ ప్రజలతో మమేకమౌతూ ప్రజల వెన్నంటి ఉండి, నిరంతరం వారికి ప్రజాసేవ చేస్తానన్నారు. మంత్రి సవితమ్మ ప్రజలకు సేవ చేసేందుకు ఈ అవకాశం ఇచ్చినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలయజేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు.

నేడు జడ్పిటిసి ఎంపిటిసిలు ఎన్నికలకు పోలింగ్



అమరాపురం నవంబర్ 4 సీమవార్త అమరాపురం జెడ్పిటిసి, ఎంపిటిసిల ఎన్నికలకు గురువారం ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల దాకా అన్ని ఏర్పాట్లు చేశారు. మండల వ్యాప్తంగా ఒక జడ్పిటిసి, 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 56పోలింగ్ బూత్ లను అధికారులు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 47231 వేలు ఉండగా 23599 పురుష ఓటర్లు,23632 మహిళా ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా అమరాపురం, హేమావతి గ్రామపంచాయతీలో ఏడువేల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. ప్రస్తుతం అమరాపురం మండలంలో 16 ఎంపిటిసి స్థానాలకు గాను టిడిపి అభ్యర్థులు 16 మంది, వైకాపా అభ్యర్థులు 16 మంది, జాతీయ కాంగ్రెస్ పార్టీ08మంది, సిపిఐ02, జనసేన01, స్వతంత్ర అభ్యర్థి01 వంతున మొత్తం 44 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అమరాపురం జిల్లా పరిషత్ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరఫున శివరుద్రప్ప, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున హలుకూరు కాంతరాజులు బరిలో ఉన్నారు. ప్రస్తుతం అమరాపురం మండల పరిషత్ ఎంపీపీ స్థానాన్ని ఎస్సీ మహిళకు రిజర్వేషన్ కేటాయించడం ద్వారా మండలంలో ప్రస్తుతం హేమావతి 1, తమ్మడేపల్లి 2 ఎంపిటిసి స్థానాలను మహిళ ఎస్సి రిజర్వేషన్లను కేటాయించడం జరిగింది. మండలంలో జరుగుతున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ సందర్భంగా సామాగ్రిని రిటర్నింగ్ అధికారి సయ్యద్ హఫీజుల్లా, ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రిని సంబంధిత పోలింగ్ సిబ్బంది ప్రత్యేక వాహనాల ద్వారా పంపించడం జరిగింది. ఈ సందర్భంగా మడకశిర రూరల్ సీఐ రాజకుమార్, ఎస్సై వలిభాషలు తమ సిబ్బందితో పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాట్లను చేశారు.

పోలింగ్ సామాగ్రి తరలింపును పరిశీలించిన ఆర్డీవో నాగలక్ష్మి

అమరాపురం మండలంలో పోలింగ్ సామాగ్రి తరలింపును మడకశిర ఆర్డీవో నాగలక్ష్మి బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ విధులకు విచ్చేసిన ఉద్యోగులకు సరైన భోజనానికి కల్పించలేదని ఆర్డీవోకు సంబంధించిన అధికారులు విన్నవించారు.సంబంధిత అధికారులపై ఆర్డీవో అసహనాన్ని వ్యక్తం చేశారు. మరలా ఇలాంటి సమస్య తలెత్తకుండా పోలింగ్ సిబ్బందికి సరైన భోజన వసతిని ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆర్డీఓ ఆదేశించారు. భోజన వసతిని ఇలాంటి ఇబ్బంది లేకుండా కల్పిస్తామని ఎంపీడీవో ఆర్డీవోకు వివరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ హనుమంతు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ ఫాల్ లు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల సామాగ్రి పంపిణీ

ఓటింగ్ కు ఎవరైనా ఇబ్బంది కలిగిస్తే క్రిమినల్ కేసులు

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

39,449 మంది ఓటర్లు, 45 పోలింగ్ స్టేషన్లు



ఓబుళదేవరచెరువు (నవంబర్5)సీమవార్త:జెడ్పిటిసి,ఎంపిటిసి స్థానిక సంస్థల ఎన్నికల సామాగ్రిని పకడ్బందీగా ఎన్నికల సిబ్బందికి అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సూచించారు.మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన ఎన్నికల సామాగ్రి పంపిణిని ఆయన పరిశీలించారు.ఎన్నికల సామాగ్రి పంపిణి, సిబ్బందికి ఏర్పాటు చేసిన సౌకర్యాలపై జాయింట్ కలెక్టర్ ఎన్నికల సిబ్బందితో ఆరాతీశారు. మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలాగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ముందస్తు చర్యలతో ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రిటర్నింగ్ అధికారి రాజేంద్ర రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసులు రెడ్డి, ఎంపిడిఓ శివరాం ప్రసాద్ రెడ్డి లకు సూచించారు. అలాగే ఎన్నికల ఓటింగ్ ఎవరైనా అవాంతరాలు సృష్టిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. పోలీసుల చే గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఓటర్లందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. నేడు స్థానిక సంస్థలకు ఎన్నికల పోలింగ్ ఒక జెడ్పిటిసి,14 ఎంపిటిసి స్థానాలకు నేడు ఎన్నికల పోలింగ్ జరుగనుంది.మండల వ్యాప్తంగా ఉన్న 39449 ఓట్లకుగాను 45 పోలింగ్ స్టేషన్లు అధికారులు ఏర్పాటు చేశారు.ఎన్నికలు సజావుగా జరిగేందుకు కట్టు దిట్టమైన ఏర్పాట్లలో భాగంగా మూడు జోన్లు,ఆరు రూట్లను అధికారులు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఎన్నికల విధులకు హాజరైన సిబ్బందికి అధికారులు పోలింగ్ సామగ్రిని పంపిణి చేశారు.

చిరుత దాడిలో మృతి చెందిన వి.అగ్రహారం రైతు చంద్రప్ప



అమరాపురం నవంబర్ 4 సీమవార్త మండల పరిధిలోని వి. అగ్రహారం గ్రామానికి చెందిన చంద్రప్ప(60) అనే రైతు పొలం వద్ద నిద్రిస్తుండగా చిరుత దాడి చేసి మృతి చెందినట్లు భార్య మహదేవమ్మ పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే వి. అగ్రహారం గ్రామానికి చెందిన చంద్రప్ప అనే రైతుకు గ్రామ సమీపంలోని సరిహద్దు ప్రాంతమైన కర్ణాటక రాష్ట్రానికి చెందిన దొడ్డ చెల్లూరు వద్ద వ్యవసాయ పొలం ఉన్నది. తన పొలం వద్ద రూమ్ ను ఎప్పుడు చేసుకున్నారు. రూమ్ వద్ద బయట నిద్రిస్తుండగా మంగళవారం అర్ధరాత్రి ఒకసారిగా చిరుత దాడి చేసి చంద్రప్ప తలను పొడిచి గాయపరచడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు భార్యతో పాటు గ్రామప్రజలు తెలిపారు. ఈ సమాచారాన్ని గ్రామ ప్రజలకు మృతుడిభార్య తెలియజేయగా తండోపతండలుగా గ్రామ ప్రజలు బయలుదేరి వెళ్లి చూడగా అప్పటికే చంద్రప్ప మృతి చెందినట్లు ఈ సమాచారాన్ని కర్ణాటక రాష్ట్రం పరశురాంపురం పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చినట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. పోలీసులు సంఘటన స్థలానికివచ్చి పరిశీలన చేశారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో చిరుత సంచారం చేస్తున్న విషయాన్ని వి అగ్రహారం గ్రామ ప్రజలు తెలియజేయడంతో కర్ణాటక రాష్ట్రానికి చెందిన అటవి శాఖ అధికారులు స్పందించి ఒక చిరుతను బంధించిన సంఘటన విధితమే. అయితే గ్రామ సమీపంలోని కర్ణాటక రాష్ట్రందొడ్డ చెల్లూరు అటవీ ప్రాంతం ఉండడంతో ఇక్కడ చిరుతలు సంచరిస్తున్న విషయాన్ని అటవీశాఖ అధికారులు గుర్తించి ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

42వ వార్డు నుండి టిడిపి అభ్యర్థి ఘన విజయం.

టిడిపి మహిళా నాయకురాలు ముతుకూరు బీబి.

ఘనంగా విజయోత్సవ సంబరాలు.



ధర్మవరం నవంబర్ 4 సీమ వార్త : ధర్మవరం పట్టణంలోని 42వ వార్డుకు జరిగిన మున్సిపల్ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి ముతుకూరు బీబి విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నా మీద నమ్మకంతో వార్డు ప్రజలు ఓటు ద్వారా నా విజయానికి బాటలు వేశారని, వార్డ్ అభివృద్ధికై, వార్డులో మౌలిక వసతులు, ప్రజల బాగోగులు నిత్యం పర్యవేక్షిస్తూ వారికి 24 గంటలు అందుబాటులో ఉండి వారి రుణం తీర్చుకుంటానని నా విజయానికి అప్పర్నిశలు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు వార్డు ప్రజలకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నానని తెలిపారు. వీరిని అభినందించిన వారిలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామసుబ్బమ్మ రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లక్ష్మీనరసమ్మ ఎన్ ఎస్ గేట్ మహిళా కార్యదర్శి షేక్ అస్మత్ వీరే విజయ టిడిపి కార్యదర్శి న్యామద్దల వున్నారు.

చతుర్ముఖ పోటీలో సంచలన విజయం సాధించిన వైఎస్ఆర్సిపి అభ్యర్థి.

27 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం.

పట్టణ 12వ వార్డు వైఎస్ఆర్సిపి అభ్యర్థి చుక్కలూరు రమేష్ బాబు.



ధర్మవరం నవంబర్ 4 సీమ వార్త : ధర్మవరం మున్సిపాలిటీ ఎన్నికలలో వైయస్సార్ సిపి తరఫున 12వ వార్డుకు పోటీ చేసిన చుక్కలూరు రమేష్ బాబు ఘనవిజయం సాధించారు. ఈ వార్డు నందు హేమాహేమీలైన నలుగురు అభ్యర్థులు పోటీ పడగా వీరందరిపై పైచేయి సాధించి సంచలన విజయం సాధించారు. ఓట్ల లెక్కింపులో చివరి వరకు నువ్వా నేనా అన్న రీతిలో సాగిన ఓట్ల లెక్కింపులో ప్రత్యర్థులపై 37 ఓట్ల తేడాతో ఉత్కంఠ భరితమైన విజయాన్ని నమోదు చేశారు. ఈ విజయం పై ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అభినందనలు తెలియజేశారు. అనంతరం 12వ వార్డు విజేత వైఎస్ఆర్సిపి అభ్యర్థి చుక్కలూరు రమేష్ బాబు మాట్లాడుతూ, ఇంతటి ఘన విజయాన్ని ఇచ్చిన వార్డు ప్రజలకు వైయస్సార్ సిపి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నానని, వార్డు అభివృద్ధికి 24 గంటలు పనిచేస్తానని, వార్డు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వార్డు ప్రజల సమస్యలపై పరిష్కారానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలియజేస్తూ వార్డు ప్రజలకు మరొకసారి నా కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నానని తెలిపారు.

నేడు జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్

అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల యంత్రాంగం

శాంతియుత ఎన్నికలే మండల ప్రజల ఆకాంక్ష

అల్లర్లు సృష్టించే వారిపై పోలీసుల ప్రత్యేక నిఘా అవసరం



చెన్నేకొత్తపల్లి నవంబర్ 04, (సీమ వార్త): చెన్నేకొత్తపల్లి మండలంలోని ఒక జడ్ పి టీ సి అలాగే 13 ఎంపీటీసీ స్థానాల లోని 5 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి.ఇంకా మిగిలియున్నా ఒక జడ్ పి టీ సి అలాగే 8 ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్ జరగనుంది.ఇందులో మండలంలోని 15 గ్రామ పంచాయితీ పరిధిలో పురుష ఓటర్లు 18845 మంది అలాగే మహిళా ఓటర్లు 18512 మంది మహిళలు మొత్తం మండల వ్యాప్తంగా 45 పోలింగ్ కేంద్రాలలో 37358 మంది ఓటర్లు కలిగియున్నారు. నేడు జరుగనున్న ప్రజాస్వామ్య పండుగకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధము చేసారు. నేడు జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల ఎన్నికల పోలింగ్‌కు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించారు. అయితే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు, ప్రలోభాలు, బెదిరింపులు లేకుండా స్వేచ్ఛాయుతంగా జరగడమే చెన్నేకొత్తపల్లి మండల ప్రజల ప్రధాన ఆకాంక్షగా కనిపిస్తోంది. రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. అటువంటి పవిత్రమైన ఓటు హక్కును వినియోగించుకునే సమయంలో ఓటర్లకు ఎలాంటి ఆటంకాలు కలగకూడదు. రాజకీయ ఆధిపత్యం కోసం గొడవలకు దిగడం, ప్రత్యర్థులను భయపెట్టడం, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం వంటి చర్యలకు ప్రజాస్వామ్యంలో స్థానం ఉండకూడదు అని మండల ఓటర్లు కోరుకుంటున్నారు. ఎన్నికల సమయంలో ప్రజా శాంతికి భంగం కలిగించే వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా వున్నదని అలాగే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపైనా, ఓటర్ల స్వేచ్ఛకు ఆటంకం కలిగించే వారిపైనా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని. అధికార, ప్రతిపక్ష పార్టీలనే తేడా లేకుండా ఎన్నికల నియమాలను ఉల్లంఘించే ప్రతి ఒక్కరిపైనా. ఎన్నికల అధికారులు, ప్రభుత్వ అధికారులు,పోలీసులు సమానంగా వ్యవహరించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఓటర్ల చేతిలోనే ప్రజాస్వామ్య భవిష్యత్తు ఆధార పడివున్నదని ఓటర్లు కుల, మత, ప్రాంతీయ రాజకీయాలకు, డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన సమర్థులైన అభ్యర్థులను ఎన్నుకోవాలను తమ ఓటును అమ్ముకోకుండా, ఎవరి ఒత్తిడికీ తలొగ్గకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని వీటికి అధికారులు ఓటర్లకు భద్రత కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఎన్నికలు నిర్వహించడం అధికారుల బాధ్యత అయితే, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత. ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాదు, సమాజ భవిష్యత్తును నిర్ణయించే బాధ్యత కూడా. అందుకే నేటి పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని చెన్నేకొత్తపల్లి మండలంలోని మేధావులు, సామాజిక సంస్థలు, విద్యావంతులు, జ్ఞాన వంతులు అలాగే ప్రజాస్వామ్యవాదులు ఆకాంక్షిస్తున్నారు.

ఎన్నికల సిబ్బందికి భోజన వసతి కరువు!

అధికారులను నిలదీసిన ఎన్నికల సిబ్బంది



అమరాపురం నవంబర్ 4 సీమవార్త అమరాపురం మండలంలో జరుగుతున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ విధులకు హాజరైన ఎన్నికల సిబ్బందికి సరైన భోజనం మరియు త్రాగునీటి వసతి కల్పించలేదని సంబంధిత ఎంపీడీవో రామారావును మరియు అధికారులపై ఎన్నికల సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి ఎన్నికల విధులకు హాజరైన పోలింగ్ సిబ్బందికి మధ్యాహ్నం రెండు గంటలైనా భోజన వసతి కల్పించలేదని విధులకు హాజరైన సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ భోజన వసతి కూడా డబ్బులను కేటాయిస్తుందని దీనికి సరైన భోజన వసతి కల్పించకపోవడం దారుణమని మహిళా పోలింగ్ సిబ్బంది కూడా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందిని సముదాయించి ఎంపీడీవో భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ విషయం సోషల్ మీడియా ద్వారా వైరల్ కావడంతోఅమరాపురం మండలంలో పోలింగ్ సామాగ్రి తరలింపును మడకశిర ఆర్డీవో నాగలక్ష్మి బుధవారం సాయంత్రం పరిశీలనకు విచ్చేసిన సందర్భంగా పోలింగ్ విధులకు విచ్చేసిన ఉద్యోగులకు సరైన భోజనానికి కల్పించలేదని ఆర్డీవోకు విన్నవించారు.సంబంధిత అధికారులపై ఆర్డీవో అసహనాన్ని వ్యక్తం చేశారు. మరలా ఇలాంటి సమస్య తలెత్తకుండా పోలింగ్ సిబ్బందికి సరైన భోజన వసతిని ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆర్డిఓ ఆదేశించారు. భోజన వసతిని ఇలాంటి ఇబ్బంది లేకుండా కల్పిస్తామని ఎంపీడీవో ఆర్డీవోకు వివరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ హనుమంతు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ ఫాల్ లు పాల్గొన్నారు.

ఉద్యోగుల సెలవు హక్కులను కాలరాయవద్దు

- చీఫ్ కమిషనర్ కు వాణిజ్య పన్నుల ఎన్జీవోల సంఘం వినతి

సెలవుల మంజూరులో సడలింపు ఇవ్వండి: బి. వెంకటేష్ బాబు




తాడిపత్రి నవంబర్ 4 సీమ వార్త: వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయబద్ధమైన సెలవు హక్కులను కాలరాయవద్దని, సెలవుల మంజూరులో మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ది కమర్షియల్ టాక్సెస్ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బి. వెంకటేష్ బాబు చీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కొందరు అసిస్టెంట్ కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు ఇల్ , ఇఓల్ , చైల్డ్ కేర్ లీవ్ దరఖాస్తులను 15 రోజుల ముందే ఇవ్వాలని పట్టుబడుతున్నారని, ఇది ఆచరణ సాధ్యం కాదని ఆయన తెలిపారు. వైద్య అత్యవసరాలు, కుటుంబ అవసరాలు ముందుగా ఊహించలేమని, అటువంటి సందర్భాల్లో సడలింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఆదాయ లక్ష్యాల సాధనలో వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగులు 24/7 అంకితభావంతో పనిచేస్తున్నారని, వారి త్యాగాలను గుర్తించి సెలవు హక్కులను గౌరవించాలని కోరారు. ఈ మేరకు చీఫ్ కమిషనర్ కార్యాలయ కార్యదర్శికి అధికారికంగా వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఉద్యోగుల హక్కులు, ఆత్మగౌరవం విషయంలో రాజీపడేది లేదని బి. వెంకటేష్ బాబు స్పష్టం చేశారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ మైనార్టీ లకే...











:-షిరిన్ తాజ్ దాదు. :-హుజురుల్లాఖాన్.

:-ఇద్దరిలో ఒకరికి దక్కెఅవకాశం. :-ఎవరిని వరించేనో...

పెనుకొండ నవంబర్ 4 సీమవార్త. మున్సిపాలిటీ లో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తను చేసిన అభివృద్ధి ని బట్టి ఓటర్లు ప్రజాస్వామ్య పద్ధతి లో బీసీ వ ర్గానికి చెందిన త్రివేంద్రమూర్తిని చైర్మన్ ఎన్ను కొన్నారు. అలాగే చైర్మన్ తో పాటు 23 కౌన్సిలర్లును టీడీపీ కైవసం చేకుంది. నిబంధనల ప్రకారం 23 మందిలో ఒకరిని వైస్ చైర్మన్ గా ఎన్నుకోనున్నారు. ఇందులో వైస్ చైర్మన్ గా మైనార్టీ వర్గాలకు అవకాశం ఎక్కువగా ఉంది.అనవాయితీ ప్రకారం చైర్మన్ అభ్యర్థి పురుషులకైతే వైస్ చైర్మన్ మహిళలకు దక్కాలి. అందులో మైనార్టీ వర్గానికి ప్రాధాన్యత ఇస్తే టీడీపీ తరుపున 6 మంది మైనార్టీ అభ్యర్థులు స్థానిక ఎన్నికల్లో పోటీ చేశారు.అందులో ఇద్దరు మహిళా కౌన్సిలర్లు 4 గురు పురుషులు.7 వ వార్డు కౌన్సిలర్ షిరిన్ తాజ్ దాదు,9 వ వార్డు కౌన్సిలర్ షబీరభాను లు ఉన్నారు.పోటీ చేసిన అందరి మైనార్టీ లలో షిరిన్ తాజ్ దాదు తన ప్రత్యర్థిపై 362 ఓట్ల మెజార్టీ తో గెలుపొందారు. మైనార్టీ లలో అందరికన్నా ఎక్కువ మెజార్టీ సాధించిన వ్య క్తిగా గుర్తింపు పొందారు.పార్టీకి విధేయుడు గా ఉంటూ, ప్రస్తుతం మంత్రి అనుచరుడిగా కోనసాగుతున్నారు.మైనార్టీ లలో మంచి గుర్తింపొందారు.2024 ఎన్నికల్లో మంత్రి సవిత వెంట నడిచి మంత్రి గెలుపు కోసం కృషి చేశారు.9 వవార్డు కౌన్సిలర్ షబీరాభాను 174 ఓట్ల మెజార్టీ తో గెలుపొందారు. అలాగే మైనార్టీ వర్గంలో పురుషుల కైతే హుజురుల్లా ఖాన్ ముందంజాలో ఉన్నారు.342 ఓట్లతో తన సమీప ప్రత్యర్థి పై గెలుపొందారు. ముందు నుండి పార్టీ కి విధేయుడు గా అటు పార్థసారధి కి విధేయుడు గా ఉంటూ వచ్చారు. ప్రస్తుతం సవితమ్మ అనుచరుడిగా ఉంటు కౌన్సిలర్ గా గెలు పొందారు. షౌకత్,భర్కత్,షమిలు వైస్ చైర్మన్ రేసులో ఉన్నారు. అయితే ముస్లిం మహిళా మైనార్టీ లకే ఎక్కువగా వైస్ చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు భవిస్తున్నాయి. చెంబులోకన్నా శంఖులో తీర్థం ఎవరిని వరించేనో వేసి చూడాల్సిందే.

పురపోరులో క్లీన్ స్వీప్ చేసిన ఎం.ఎస్.రాజుకి మంత్రి నారాయణ అభినందనలు




మడకశిర నవంబర్ 4 సీమ వార్త మున్సిపల్ ఎన్నికల్లో మడకశిర మున్సిపాలిటీకి సంబంధించిన 23కి 23స్థానాల్లో విజయదుందుభి మోగించేందుకు కృషి చేసిన మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రివర్యులు పి.నారాయణ ప్రత్యేకంగా అభినందించారు. నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో గెలుపును సాధించడంతో పాటు, మడకశిర ప్రజల మనసులు గెలుచుకోవడం అభినందనీయమని తెలిపారు. మడకశిర క్యాంపు కార్యాలయానికి వచ్చిన పురపాలక శాఖ మంత్రి నారాయణ ని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్లు, చైర్మన్ మంత్రిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గెలిచిన వారికి మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మంత్రి రాకతో మడకశిర క్యాంపు కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. భవిష్యత్తులో మడకశిర అభివృద్ధికి తనవంతుగా పూర్తి సహాయసహకారాలు అందిస్తానని మంత్రి భరోసా ఇచ్చారు.

ధర్మవరం మున్సిపల్ చైర్మన్ గా టిడిపి అభ్యర్థి పరిసే సుధాకర్ విజయం.

ధర్మవరం నవంబర్ 4 సీమ వార్త : ధర్మవరం మున్సిపల్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ చైర్మన్ అభ్యర్థి పరిసే సుధాకర్, 29 మంది కౌన్సిలర్ అభ్యర్థులు గెలుపొందారు. ధర్మవరం పట్టణంలోని బిఎస్సార్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన టిడిపి చైర్మన్ అభ్యర్థి పరిసే సుధాకర్ అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అనంతరం డిక్లరేషన్ ఫారములు ఆర్డిఓ రామ భూపాల్ రెడ్డి అందజేశారు. మున్సిపల్ చైర్మన్ గా 6 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఇందులో పోటాపోటీగా కేవలం టిడిపి, వైయస్సార్సీపీలు మాత్రమే నిలిచాయి. మొత్తం 7 రౌండ్లో టిడిపి అభ్యర్థి పరిసే సుధాకర్ కు49,662 ఓట్ల రాగా, తన సమీప వైఎస్ఆర్సిపి అభ్యర్థి కాచర్ల ఆంజనేయులు పై 21,059 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ విజయంపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు కూటమి నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం.....

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్ఐ మహేష్..



గాండ్లపెంట నవంబర్ 4 సీమ వార్త..... మండల పరిషత్ ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల పరిధిలో ఏడు ఎంపీటీసీ స్థానాలు, ఒక జడ్పీటీసీ స్థానానికి సంబంధించి మొత్తం 26 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మోహన్ రామ్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, ఎన్నికల సిబ్బందికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారులు (పీఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓ), ఇతర పోలింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఎన్నికల విధులపై సూచనలు అందజేశారు. అనంతరం పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఎన్నికల సామగ్రిని సిబ్బందికి పంపిణీ చేసి, ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలను ఆర్ఐ మహేష్ పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నాలుగు రూట్లలో మొబైల్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడతారని మోహన్ రామ్ తెలిపారు. నవంబర్ 5వ తేదీ గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ సుమతి విజ్ఞప్తి చేశారు.

టీడీపీ అభ్యర్థులను ఓడించేందుకు కుట్ర పన్నుతున్న నాయకులు!

రెబల్ అభ్యర్థులకు మద్దతు ఇస్తున్నారని టీడీపీ ఎంపీటీసీల ఆరోపణలు



టి. సుండుపల్లి నవంబర్ 4సీమ వార్త సుండుపల్లి మండలంలో టీడీపీ అధికారిక ఎంపీటీసీ అభ్యర్థులను ఓడించేందుకు రాజంపేట టీడీపీ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్ రాజు కుట్ర పన్నుతున్నారని మండలానికి చెందిన టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థులు తీవ్ర ఆరోపణలు చేశారు. ఆరు స్థానాల్లో పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థులను ఓడించేందుకు రెబల్ అభ్యర్థులను ప్రోత్సహిస్తూ వారికి సహకరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ తమకు అధికారికంగా బీ-ఫారాలు కేటాయించినప్పటికీ, బీ-ఫారాలు పొందిన అభ్యర్థులకు మద్దతు ఇవ్వాల్సిన పార్టీ ఇన్‌ఛార్జి ఇతర అభ్యర్థులకు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. తమ ప్రత్యర్థులతో కలిసి తమను ఓడించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా తమ ఓటమి కోసం డబ్బు, మద్యం పంపిణీ చేయిస్తున్నారని, టీడీపీ అధికారిక అభ్యర్థులకు ఓట్లు వేయవద్దంటూ గ్రామాల్లో ప్రచారం చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల నుంచి కొత్త వ్యక్తులను సుండుపల్లికి తీసుకొచ్చి ప్రశాంతంగా ఉన్న మండలంలో గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తమపై దాడులు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో గెలుపొందాలని చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రాజు, ఆయన అనుచరుల నుంచి తమకు ప్రాణహాని ఉందని, తమకు ఏదైనా జరిగితే అందుకు రాజంపేట టీడీపీ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్ రాజుదే బాధ్యత అని హెచ్చరించారు.ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని సుండుపల్లి మండల టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి: సబ్ కలెక్టర్





టి. సుండుపల్లి నవంబర్ 4సీమ వార్త సుండుపల్లి మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో సుండుపల్లె ప్రభుత్వ హైస్కూల్‌లో పోలింగ్ సిబ్బందితో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు (పీఓ), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓ)లకు ఎన్నికల నిర్వహణపై పలు సూచనలు చేశారు.పోలింగ్ ప్రక్రియను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

ఓటర్లను ప్రలోభపెట్టేందుకు తరలిస్తున్న 300 చీరలు, రూ.50,200 నగదు స్వాధీనం

నలుగురు వ్యక్తుల అరెస్ట్.. మూడు ద్విచక్ర వాహనాలు సీజ్



బొమ్మనహాల్, నవంబర్ 4 (సీమ వార్త):స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు చీరలు, నగదు పంపిణీ చేయడానికి తరలిస్తుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పట్టుకున్నారు. బొమ్మనహాల్ మండలంలోని సిద్ధరాంపురం గ్రామ శివార్లలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నబీ రసూల్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా బళ్లారి నుంచి కురువల్లి గ్రామానికి ఓటర్లకు పంపిణీ చేసేందుకు తరలిస్తున్న 300 చీరలను, రూ.50,200 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న చీరల విలువ సుమారు రూ.1.20 లక్షలుగా అధికారులు అంచనా వేశారు. ఈ ఘటనలో కురువల్లి గ్రామానికి చెందిన వన్నూర్ అజయ్, పరశురాం, సిద్ధరాంపురం గ్రామానికి చెందిన చిన్న ఆంజనేయులతో పాటు వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి గౌరమ్మ భర్త హరికృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి నలుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎన్నికల సమయంలో ఓటర్లను చీరలు, నగదు తదితర కానుకలతో ప్రలోభపెట్టడం ఎన్నికల నియమావళికి విరుద్ధమని అధికారులు హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం.

హిందూపురం: నవంబర్ 4 సీమ వార్త. హిందూపురం మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీల పరిధిలో 15 ఎంపీటీసీ స్థానాలు, ఒక జెడ్పీటీసీ స్థానం పోలింగ్ నివారణకు సర్వం సిద్ధం చేశారు. ఉన్నాయి. హిందూపురం మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహణకు మొత్తం 43,155 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకోసం 52 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక ప్రిసైడింగ్ అధికారి (పీవో), ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి (ఏపీవో) చొప్పున మొత్తం 52 మంది పీవోలు, 52 మంది ఏపీవోలను నియమించారు. అలాగే సుమారు 230 మంది ఇతర పోలింగ్ అధికారులు (ఓపీవోలు) ఎన్నికల విధులు నిర్వహించనున్నారు. ఎన్నికల ఏమైనా కోసం కూలింగ్ అధికారులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి పోలింగ్ సామాగ్రి ని సిద్ధం చేసుకుని ఆయా పంచాయతీలకు తరలి వెళ్లారు.

19వ వార్డ్ లో విజయోత్సవ సంబరాలు

- టీడీపీ కౌన్సిలర్ అంజినమ్మ దంపతులకు ఘన సన్మానం



తాడిపత్రి నవంబర్ 4 సీమ వార్త: తాడిపత్రి మున్సిపల్ 19వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అంజినమ్మ దంపతుల నివాసంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. 19వ వార్డులో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి అంజినమ్మ ఘన విజయం సాధించిన సందర్భంగా స్థానిక నాయకులు, మహిళా కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూలదండలు వేసి, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అంజినమ్మ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన 19వ వార్డు ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జేసీ ఫ్యామిలీ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కుటుంబ సభ్యులు,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

33 వ మున్సిపల్ వార్డు బిజెపి అభ్యర్థి ఘన విజయం. పూలకుంట్ల సరస్వతి.





ధర్మవరం నవంబర్ 3 సీమ వార్త : ధర్మవరం పట్టణంలోని 33 వ వార్డు మున్సిపల్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి పూలకుంట్ల సరస్వతి ఘన విజయం సాధించారు. 33 వ వార్డులో ఇతర పార్టీల నుండి గట్టి పోటీ వచ్చినప్పటికీ ప్రజల ఆశీస్సులతో,అభిమానుల మద్దతుతో, కార్యకర్తల కార్య దీక్షతో విజయం సాధించారు. విజయం సాధించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, మొదటగా తమ ఇంటి ఆడపడుచు గా భావించి నన్ను ఆశీర్వదించి, ఆదరించి ఓటు వేసి గెలిపించిన 33 వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వార్డులోని సమస్యలపై 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని తాగునీటి సమస్య లేకుండా చూస్తానని మురుగు కాలువల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటుకు తక్షణమే కృషి చేస్తానని అర్హులైన వారికి వృద్ధాప్య పింఛన్ వితంతు పింఛను నేతన్న నేస్తం చేనేతలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు తదితర హామీలన్నింటిని నెరవేరుస్తానని వార్డులోని సమస్యలను నా సమస్యలుగా భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నన్ను గెలిపించిన వార్డు ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. అదేవిధంగా నా విజయానికి కృషి చేసిన మంత్రి సత్య కుమార్ కు బిజెపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు నా కృతజ్ఞ అభివందనాలు తెలియజేస్తున్నానని తెలిపారు.

ఏకగ్రీవం చేసిన 5వ వార్డు ప్రజలకు శివ కృతజ్ఞతలు



తాడిపత్రి నవంబర్ 4 సీమ వార్త: నమ్మకమే తన బలమని, సేవే తన లక్ష్యమని తాడిపత్రి 5వ వార్డు టీడీపీ అభ్యర్థి శివ తెలిపారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న 5వ వార్డు ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ... ఎలాంటి ఎన్నిక లేకుండా, తనపై పూర్తి నమ్మకం ఉంచి ఏకగ్రీవం చేసిన 5వ వార్డు ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అండగా నిలిచిన స్నేహితులకు, బంధుమిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయనని, వార్డులోని ప్రతి ఇంటి సమస్యను తన సొంత సమస్యగా భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జేసీ ఫ్యామిలీ ఆశయాలకు అనుగుణంగా వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు.

టీడీపీ లో చేరిన వైసీపీ కార్యకర్త రవీంద్ర నాయక్

నల్లమాడ:నవంబర్04 (సీమ వార్త): మండల పరిధిలోని కుటాలపల్లి తాండకు చెందిన వైసీపీ కార్యకర్త మూడే రవీంద్ర నాయక్ టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్ ఆధ్వర్యంలో బుధవారం వైసిపి వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.అనంతరం టిడిపి నాయకులు హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు,సలాం ఖాన్, గుండ్ర శివారెడ్డి,ఫక్కీర్ నాయక్,మైలే రామచంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షులు కేశవ,డీలర్లు శంకర, నరసింహులు,బాబావలి శివారెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ భువనేశ్వర్ రెడ్డి,ఇస్లావత్ శంకర్ నాయక్, వెంకట్రామిరెడ్డి,డీజల్ గంగులప్ప,తదితరులు కలిసి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి పుట్టపర్తి నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడై టిడిపి లో చేరినట్లు తెలిపారు.అయితే నేడు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో నల్లమాడ-3 టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి అరుణ బాయి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.

మున్సిపల్ ఎన్నికలలో ఏడు మంది బిజెపి అభ్యర్థులు ఘనవిజయం .



ధర్మవరం నవంబర్ 4 సీమ వార్త; ధర్మవరం పట్టణంలోని మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులుగా పోటీచేసిన పదిమందిలో ఏడు మంది విజయం సాధించారు. గెలుపొందిన వారిలో 9వ వార్డు వేల్పుల తులసీదాస్, 11వ వార్డు జూటూరు వెంకటేష్, 16వ వార్డు కృష్ణాపురం రజియా బేగం, 19 వ వార్డు జి. పద్మావతి, 33వ వార్డు పూలకుంట్ల సరస్వతి, 35 వ వార్డు డోల రాజారెడ్డి, 46వ వార్డు జింక భారతి కలరు. ఈ సందర్భంగా ఎన్నికైన బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులందరికీ ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ఆయా వార్డుల బిజెపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

ధర్మవరం మున్సిపాలిటీ ఎన్నికల్లో 7 మంది వైసీపీ కౌన్సిలర్లు విజయం.



ధర్మవరం నవంబర్ 4 సీమ వార్త ; ధర్మవరం మున్సిపాలిటీ ఎన్నికల్లో ఏడు మంది వైఎస్ఆర్సిపి పార్టీ కౌన్సిలర్లు విజయం సాధించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గెలుపొందిన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఒకటవ వార్డు చెలిమి రామకృష్ణమ్మ, మూడో వార్డు సి. గోపీనాథ్. అయిదవ వార్డ్ దాదా గారి ఖాదర్ వలీ, ఆరవ వార్డు వి. లాలే నాయక్, 12వ వార్డు సి.రమేష్ బాబు, 24 వ వార్డు కత్తే ఆదిలక్ష్మి, 41వ వార్డు వై భాగ్యలక్ష్మి కలరని తెలిపారు. వీరి విజయానికి కృషిచేసిన వాడు ప్రజలకు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు కేతిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. మరోసారి ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చిన ప్రజలకు నేను రుణపడి ఉంటానని తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి.

రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ.



ధర్మవరం నవంబర్ 3 సీమ వార్త ; ధర్మవరం పట్టణంలోని కోట ప్రాథమిక పాఠశాలలో (ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా) నవంబర్ 8వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని సాంస్కృతిక మండల లో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, రోటరీ క్లబ్ ద్వారా ఇప్పటికే వేలాదిమందికి కంటి ఆపరేషన్లను ఉచితంగా నిర్వహించి, ఉచిత వసతి, ఉచిత అద్దాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. దాతల సహాయ సహకారంతో నిర్వహించడం మాకెంతో గర్వంగా ఉందని తెలిపారు. నేటి ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు గోరకాటి పుల్లమ్మ, కీర్తిశేషులు గోరకాటి పెద్దారెడ్డి జ్ఞాపకార్థం, వీరి కుమారుడు కోడలు గోరకాటి ప్రమీలమ్మ గోరకాటి రఘునాథరెడ్డి వారి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. శిబిరానికి వచ్చేవారు రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డులతో ఏవైనా రెండు జిరాక్స్ కాపీలు మూడు ఫోటోలు, ఫోను, చిరునామాతో రావాల్సి ఉంటుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంత పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక మండలి అధ్యక్షులు సత్రశాల ప్రసన్నకుమార్, రత్న శేఖర్ రెడ్డి,కొండయ్య, బోనాల శివయ్య, నాగభూషణం, పెరుమాళ్ళ దాస్ తదితరులు పాల్గొన్నారు

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న క్వారీ లారీ డ్రైవర్లు



మడకశిర నవంబర్ 4 సీమ వార్త నియోజకవర్గం వ్యాప్తంగా తిరుగుతున్న క్వారీ లో పనిచేస్తున్న లారీ డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజలపై తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ వారిపైనే ప్రమాదాలకు గురి చేసే అవకాశం ఉందని ప్రజలు పాత్రికేయులు తెలియజేస్తున్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలో ఓ లారీ అతివేగంగా నడుపుతూ అక్కడ ప్రయాణికులపై ఇబ్బందులు కలిగించడంతోపాటు ఓ పాత్రికేయుడు అదే సమయంలో అక్కడ వెళుతున్న వారిని అతి దగ్గరలో ప్రమాదానికి గురి చేసే అవకాశం ఉందని ఆ పాత్రికేయుడు కేకలు వేయడంతో ఇష్టారాజ్యంగా అతివేగం నడుపుతూ ఆమిదాలవుంది సమీపంలో ఆ బండిని నిలపడం జరిగింది. అక్కడ ఆ బండి డ్రైవర్ను నిలదీస్తే మేము ఇష్టమొచ్చిన రీతిలో మేము గడుపుతామని మీరెవరు అడగడానికి అని ఇష్టారాజ్యంగా సమాధానం ఇస్తూ ఆ క్వారీ డ్రైవర్ దూషణలు చేయడంతో విధి లేని పరిస్థితిలో పాత్రికేయుడు వెనుతిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే రోజురోజుకు క్వారీ యజమానులు తమ డ్రైవర్లను అదుపులో ఉంచుకోకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరి అన్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఆ డ్రైవర్ మడకశిరలో ఓ యజమాని పేరు చెబితే ఆ వాహనం ఇతర ప్రాంతాలకు ఎందుకు వెళుతుందో తెలియని పరిస్థితి దాపురించిందని ప్రజలు తెలియజేస్తున్నారు. ఎన్నికల సమయం ఉన్న సందర్భంగా పోలీసులకు కూడా ఎలాంటి సమాచారం అందకుండా పోయిందని ఈ విషయం మరోసారి జరిగితే ఆ డ్రైవర్ వాహనంతో పాటు ఆ యజమానిని కూడా తీవ్రంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

పదవుల కంటే ప్రజల ప్రశాంతతే ముఖ్యం

– పుట్లూరులో ఎన్నికల బరి నుండి తప్పుకున్న వైసీపీ అభ్యర్థులు

తాడిపత్రి నవంబర్ 4 సీమ వార్త: పుట్లూరు మండలంలో ప్రశాంత వాతావరణం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని, ప్రజలు ప్రశాంతంగా ఉండాలనే ఉద్దేశంతో 11 మంది వీూజ అభ్యర్థులు మరియు ూజ అభ్యర్థి తమ ఎన్నికల కార్యక్రమాల నుండి స్వచ్ఛందంగా తప్పుకోవాలని నిర్ణయించారు. ఇటీవల జరుగుతున్న కొన్ని ఘటనల దృష్ట్యా శాంతిభద్రతలకు విఘాతం కలగకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైసీపీ శ్రేణులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... “మాకు పదవులు ముఖ్యం కాదు, ప్రజల ప్రశాంతతే ముఖ్యం. ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి. పెద్దల సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నాం. ప్రజలే మా బలం” అని స్పష్టం చేశారు. మండల ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, పుట్లూరు మండలం శాఖ కోరింది.

హిందూపురం నూతన జనసేన కౌన్సిలర్లకు ఘన సన్మానం

లేపాక్షి జనసేన నాయకుల ఆధ్వర్యంలో అభినందన సభ



లేపాక్షి నవంబర్ 4 సీమ వార్త :హిందూపురం మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన జనసేన పార్టీ కౌన్సిలర్లను లేపాక్షి జనసేన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ పాల్గొని నూతన కౌన్సిలర్లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, వార్డుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లేపాక్షి జనసేన సీనియర్ నాయకులు లోకేష్, నరేష్, వంశీ, గౌరిగానిపల్లి హనుమంతు, త్రినేత్ర, మద్దిపి లక్ష్మీనారాయణ, శివ, శీన, ఆలాబక్ష్, మూర్తి, చంద్రశేఖర్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.నూతన కౌన్సిలర్లను సత్కరించి అభినందించడం పట్ల జనసేన శ్రేణుల్లో ఆనందం వ్యక్తమైంది.

మెహిదీపట్నం హోటల్లో అగ్నిప్రమాదం

హైదరాబాద్ : మెహిదీపట్నం కింగ్స్ రెస్టారెంట్లో రాత్రి 11:40 గంటలకు అగ్నిప్రమాదం జరిగింది. నూడుల్స్ తయారుచేసే ప్రాంతంలో మంటలు చెలరేగాయి. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసారు. లంగర్ హౌస్, అంబర్‌పేట నుంచి ఘటనా స్థలానికి ఫైర్ ఇంజన్లు చేరుకున్నాయి. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. అయితే. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో ఘటన జరిగిందని అధికారులు అనుమానిస్తున్నారు.

నేను శపిస్తే ఎవరూ ఆ శాపం నుంచి తప్పించుకోలేరు

కేపీ పాల్, ప్రజాశాంతి పార్టీ

హైదరాబాద్ : అమెరికా మిడ్ టర్మ్ ఎన్నికల్లో ట్రంప్ ఓటమితో ప్రపంచానికి మేలు జరుగుతుంది. యుద్ధ పిపాసులుగా ఉండే నేతలకు ఓటమే ఎదురవుతుందని ప్రజాశాంతి పార్టీ అధినేత కెపి పాల్ అన్నారు. ఇజ్రాయెల్లో నెతన్యాహూ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఇరాన్ యుద్ధం ఆపకపోతే మాజీ స్పీకర్గా మారతావు అంటూ స్పీకర్ మైక్ జాన్సన్ను హెచ్చరించాను. కళ్లు నెత్తికెక్కిన రాజకీయ నేతలు ఎవరికైనా ఇదే పరిస్థితి ఎదురవుతుందని అన్నారు. నేటి ప్రపంచంలో ట్రంప్ కంటే పవర్ఫుల్ నేత ఎవరూ లేరు. ఎన్ని బెదిరింపు కాల్స్ వచ్చినా నేను ట్రంప్ తీరును వ్యతిరేకిస్తూ వచ్చాను. ఇది మన దేశంలో ముఖ్యమంత్రులు, నేతలకు కూడా హెచ్చరికే. మతం పేరుతో గొడవలు పెట్టేవారికి ఇదే నా హెచ్చరిక. బైబిల్ పంచినందుకు మహిళలపై దాడి చేస్తే.. వారిని ఇప్పటికీ అరెస్ట్ చేయలేదు. నేను భారత్ కి తిరిగి వస్తా ఒక్కొక్కరి తాట తీస్తా. నేను శపిస్తే ఎవరూ ఆ శాపం నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు.

ఆర్టీసీ మహిళా కండక్టర్ ప్రవళిక మృతి..

మణుగూరు : మణుగూరు ఆర్టీసీ డిపోకు చెందిన మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక (24) చికిత్స పొందుతూ కన్నుమూయడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. విధి నిర్వహణలో ఆమెపై జరిగిన అనూహ్య దాడి చివరికి ప్రాణాలు కోల్పోయేలా చేయడం తోటి ఉద్యోగులను కలచివేసింది. తీవ్ర గాయాలపాలైన ఆమెను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని సాయి సంజీవని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస విడిచారు. ప్రవళిక అకాల మరణం పట్ల ఆర్టీసీ సిబ్బంది, కార్మిక సంఘాల నాయకులు తీవ్రగ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.విధి నిర్వహణలో ఉన్న మహిళా ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించాలని, దోషిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

మురసు తుపాను ప్రభావంతో

పల్నాడు జిల్లాలో భారీ వర్షాలు

చిలకలూరిపేటలో జాతీయ రహదారిపైకి చేరిన వరద నీరు

విజయవాడలో 10 గంటలుగా కురుస్తున్న వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం

బుడమేరుకు మళ్లీ వరద వస్తుందని ప్రజల్లో భయాందోళనలు

చిలకలూరిపేట : పట్టణంలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. జాతీయ రహదారిని వరద ముంచెత్తడంతో పాటు, పలుచోట్ల విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. అయితే, అధికారులు ముందుజాగ్రత్త చర్యగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు మరోవైపు, విజయవాడ నగరాన్ని కూడా వర్షం ముంచెత్తింది. గత 10 గంటలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానతో నగరంలోని అనేక కాలనీలు, బస్తీలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. గత అనుభవాల నేపథ్యంలో, బుడమేరు వాగుకు మళ్లీ వరద పోటెత్తుతుందేమోనని స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం సహాయక చర్యలపై దృష్టి సారించింది

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు :

విజయ రమణారావు

సుల్తానాబాద్ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోవద్ద ని ప్రభుత్వ విప్పు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం సుద్దాల, అల్లిపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయి సాగునీటికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. రైతులు ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు సింగిల్ విండో చైర్మన్లు. అనేడి భాస్కర్ రెడ్డి, చిలుక సతీష్, సర్పంచులు ఓజా సంపత్ యాదవ్, కోదాటి సాయి కిరణ్, నాయకులు. అనంత రెడ్డి,

దిగొస్తున్న కూరగాయల ధరలు



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల ధరలు దిగొస్తున్నాయి. వంటిల్లో రోజూ ఉపయోగించే టమాటా, ఉల్లిపాయలు ధరలు అదుపులో ఉన్నాయి. మొన్నటివరకు వీటి ధరలు భగ్గుమనగా.. ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతున్నాయి. దీపావళి పండుగ సీజన్ క్రమంలో ధరలు చౌకకే దొరకడంతో సామాన్యులు ఊరట చెందుతున్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఇటీవల ధరలు పెరిగాయి. కూరగాయలకు డిమాండ్ ఉండటంతో ధరలు పెరిగాయి. అయితే ఇప్పుడు పంట మార్కెట్‌కు వస్తుండటంతో సరఫరా పెరిగింది. ఈ కారణంతో ధరలు తగ్గుతూ వస్తున్నాయి. దీంతో ఈ పరిణామం పండుగ వేళ సామాన్యుల ఇంటి బడ్జెట్‌ను తగ్గిస్తోంది. పండుగ సమయాల్లో ఇంట్లో ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కిరాణా సరుకుల అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇక రకరకాల వంటలు వడేందుకు కూరగాయల అవసరం ఎక్కువగా ఉంటుంది. ధరలు తగ్గడం పండక్కి ముందే ఊరటగా కల్గిస్తోంది.కూకట్‌పల్లి మోడ్రన్ అండ్ మోడల్ రైతు బజార్‌లోని నవంబర్ 3వ తేదీన కిలో టమాట రూ. 29, వంకాయ రూ. 18, బెండకాయ రూ. 45, పచ్చిమిర్చి రూ. 45, బజ్జి మిర్చి రూ. 60, కాకరకాయ రూ. 35, బీరకాయ రూ. 35, క్యాబేజీ రూ. 13, బీన్స్ రూ. 55, క్యారెట్ రూ. 43, గోబీపువ్వు రూ. 25, దొండకాయ రూ. 23, చిక్కుడుకాయ రూ. 45, గోరుచిక్కుడు రూ. 35, బీట్‌రూట్ రూ. 19కు విక్రయిస్తున్నారు. ఇఖ క్యాప్సికమ్ రూ. 45, బంగాళాదుంప రూ. 19, కీర (లోకల్) రూ. 23, కీర (ఇటాలియన్) రూ. 35, దోసకాయ రూ. 18, సొరకాయ రూ. 20, పొట్లకాయ రూ. 22 పలుకుతున్నాయి. అలాగే కిలో కంద రూ. 35, ఉల్లికాడలు రూ. 55, ఉల్లిగడ్డ రూ. 40, పచ్చి మామిడికాయ ఒక్కొక్కటి రూ. 15-20, అరటికాయ ఒక్కొక్కటి రూ. 9-10, చామగడ్డ రూ. 35, ముల్లంగి ఒక్కొక్కటి రూ. 6-8, చిలగడదుంప రూ. 35, గుమ్మడికాయ రూ. 25, నిమ్మకాయలు డజను రూ. 50-60కు లభిస్తున్నాయి. అలాగే మునగకాయలు ఒక్కొక్కటి రూ. 8-10, బొప్పాయి రూ. 50, పుట్టగొడుగులు (200 గ్రా.) రూ. 50, ఎండుమిర్చి రూ. 280, పాత అల్లం రూ. 180, కొత్త అల్లం రూ. 120, వెల్లుల్లి రూ. 260, చింతపండు రూ. 160, పండుమిర్చి రూ. 80, ఉసిరి రూ. 45, కరివేపాకు రూ. 80, పర్వల్ రూ. 28, పల్లికాయ రూ. 55, లోబియా రూ. 28, ఆగాకరకాయ కిలో రూ. 85గా ఉన్నాయి.విజయవాడలోని రైతు బజార్లలో కిలో టమాట రూ.39, బెండ రూ.24, పచ్చిమిర్చి రూ.34, కాకర రూ.34, క్యాబేజీ రూ.24, క్యారెట్ రూ.45, దొండ రూ.24, బంగాళదుంప రూ.25, ఉల్లిపాయలు రూ.39, గోరుచిక్కుళ్లు రూ.32, దోస రూ.20, చామదుంప రూ.34, అల్లం రూ.76, కంద రూ.34, బీట్ రూట్ రూ.36, కీరదోస రూ.46, బీన్స్ రూ.105, క్యాప్సికం రూ.60, చింతకాయలు రూ.100 పలుకుతున్నాయి

షాద్ నగర్ నియోజకవర్గానికి డీకే అరుణ చేసింది ఏమిటి..?

షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ నిలదీత

ఎంపీ లేఖలు ఎక్కడ?.. ప్రొసీడింగ్స్ చూపగలరా?

ఫొటోల రాజకీయం తప్ప షాద్‌నగర్‌కు ఎంపీ అరుణ సాధించింది శూన్యం

షాద్‌నగర్ మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు



షాద్‌నగర్ : పట్టణంలో ప్రతిపాదిత రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ఘనత తమదేనంటూ బీజేపీ నాయకులు ఎంపీ డీకే అరుణకు కృతజ్ఞతలు చెప్పడం కేవలం ప్రచారార్భాటమేనని షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. అసలు ఈ ప్రాజెక్టు కోసం ఎంపీగా డీకే అరుణ అధికారికంగా చేసిన కృషి ఏంటో, ఎవరికి ప్రతిపాదనలు పంపారో, ఏ తేదీల్లో లేఖలు రాశారో ప్రజల ముందు ఆధారాలతో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా బాబర్ మాట్లాడుతూ.. షాద్‌నగర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తిగా అధికారిక యంత్రాంగం ద్వారా చట్టబద్ధంగా జరుగుతోందని స్పష్టం చేశారు. భూసేకరణ కోసం ఆర్డీవో కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్‌కు అధికారిక లేఖలు వెళ్లాయని, ఆపై కలెక్టర్ ద్వారా ఐడపీఆర్ (ఎడఖీ) కమిషనర్‌కు సమాచారం అందిందని తేదీలతో సహా సంబంధిత ప్రొసీడింగ్స్ పత్రాలను ఆయన మీడియాకు చూపించారు. ఈ క్రమంలో ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం జరిగేలా, వారికి ఎంత పరిహారం (కాంపెన్సేషన్) అందించాలన్న విషయమై ఆర్డీవో కార్యాలయం ఆధ్వర్యంలో బాధితులతో ప్రత్యేక సమావేశాలు కూడా నిర్వహించారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉండటంతో, ప్రాజెక్టు ప్రాముఖ్యత దృష్ట్యా రైల్వే విభాగమే స్వయంగా 100 శాతం నిధులతో ఈ నిర్మాణాన్ని పూర్తిచేయాలని నిర్ణయించిందని బాబర్ వెల్లడించారు. గతంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే శంకరయ్య వంటి నాయకులు సమస్య తీవ్రతను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని గుర్తుచేశారు. అయితే, స్థానిక ఎంపీగా ఉన్న డీకే అరుణ మాత్రం షాద్‌నగర్ నియోజకవర్గానికి ప్రత్యక్షంగా తెచ్చిన నిధులు ఏమున్నాయో చెప్పాలని నిలదీశారు. ఢిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలను, కేంద్ర మంత్రులను కలిసి మర్యాదపూర్వకంగా శాలువాలు కప్పడం, ఫొటోలు దిగడం తప్ప నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఆమె చేసిందేమీ లేదని మండిపడ్డారు. ప్రచార పిచ్చితో సంబంధం లేని పనులకు క్రెడిట్ కొట్టేయాలని చూడటం బీజేపీ నాయకులకే చెల్లిందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంది తిరుపతి రెడ్డి, మహబూబ్, రమేష్, చంద్రశేఖర్ గౌడ్, చందం నరసింహులు, జంగయ్యలతో పాటు డిప్యూటీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ముక్కుపోగుల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

నీలా మోసాలు చేయడం మా ఎమ్మెల్యేకు చేతకాదు

ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకోం

షాద్ నగర్ కాంగ్రెస్ నేత రఘు నాయక్ హెచ్చరిక

షాద్‌నగర్ అభివృద్ధిని చూసి ఓర్వలేకే విష్ణువర్ధన్ రెడ్డి అసత్య ప్రచారాలు

ప్రజా సంక్షేమం కోసం పని చేసే ఎమ్మెల్యేపై చవకబారు విమర్శలా?

విష్ణువర్ధన్ రెడ్డి వ్యాఖ్యలకు గిరిజన ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్ ఆగ్రహం

పాలమూరు సొంత రాజకీయ కుంపటి తప్ప మరొకటి కాదు

జూనియర్ కేపీ పాల్ చేతలు మానుకో..!



షాద్ నగర్ : నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ సేవలందిస్తున్న స్థానిక శాసనసభ్యుడిపై షాద్ నగర్ జూనియర్ కేపీ పాల్ గా పేరు గాంచిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి నిరాధారమైన, చవకబారు ఆరోపణలు చేస్తే సహించేది లేదని గిరిజన ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల స్థానిక నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యేను ఉద్దేశించి చేసిన విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యేకు పనులు చేయడం చేతకాదని, పరిపాలనపై అవగాహన లేదంటూ మాట్లాడటం విష్ణువర్ధన్ రెడ్డి అజ్ఞానానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధిని ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుందని, అయితే అభివృద్ధిని విస్మరించి వ్యక్తిగత విమర్శలు, బెదిరింపు ధోరణికి దిగితే ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరని స్పష్టం చేశారు.అభివృద్ధి పనుల ప్రగతిని చూడండిఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో నిధులు మంజూరై అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని రఘు నాయక్ పేర్కొన్నారు. ప్రజల రాకపోకలు, దర్గా మార్గ ప్రయాణికుల సౌకర్యార్థం వై-జంక్షన్ విస్తరణ, ఆర్ అండ్ బి రహదారి పనుల కోసం పార్టీలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర అధికారులతో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడి మంజూరు చేయించారని వెల్లడించారు.విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ జూనియర్ కళాశాల ఆధునికీకరణ కోసం దాదాపు రూ.15 కోట్లు సమీకరించడం జరిగిందన్నారు. కొందుర్గు ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రాజెక్టు కింద సుమారు రూ.250 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు స్వగ్రామంలో అత్యాధునిక ‘తెలంగాణ పబ్లిక్ స్కూల్’ ఏర్పాటుకు నిధులు సాధించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందని స్పష్టం చేశారు. ‘కామ్రేడ్’ పదం వాడే అర్హత నీకు ఉందా?’ఖబర్దార్ కామ్రేడ్’ అంటూ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరికలు జారీ చేయడాన్ని రఘు నాయక్ ఎద్దేవా చేశారు. “కామ్రేడ్ అంటే సహచరుడు, ప్రజా ఉద్యమాల్లో కలిసి నడిచే తోటి సోదరుడు అని అర్థం. జాతి నిర్మాత జవహర్‌లాల్ నెహ్రూ సైతం ఆ పదాన్ని గౌరవప్రదంగా ఉపయోగించారు. మతం, కులం పేరిట ప్రజల మధ్య చిచ్చుపెట్టే సిద్ధాంతాలు కలిగిన బిజెపి పార్టీలో ఉండే నాయకులకు ‘కామ్రేడ్’ పదాన్ని పలికే నైతిక హక్కు లేదు” అని ఘాటుగా బదులిచ్చారు. నిజంగా నియోజకవర్గ ప్రజల క్షేమం కోరే వారైతే ప్రజాసమస్యలపై నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, వాటిని ప్రభుత్వం చిత్తశుద్ధితో స్వీకరిస్తుందని తెలిపారు. అలా కాకుండా మీడియా ముందు మైలేజ్ కోసం అవాకులు చవాకులు పేలితే రాజకీయంగా గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఏ కాంగ్రెస్ పార్టీని అయితే పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తిడుతున్నాడో అదే పార్టీ నుండి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎంపికైన విషయాన్ని మరువద్దని సూచించారు. నువ్వు చేసే పిచ్చి పనులకు ఇక్కడ ప్రజలు జూనియర్ కేపీ పాల్ అని మీపై ప్రచారం చేస్తున్నారని ఇది గమనించుకొని మసలుకోవాలని పేర్కొన్నారు. గతంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ అనుచరుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిని చెంపదెబ్బ కొట్టిన అంశాన్ని సైతం ఆయన ప్రస్తావించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంది తిరుపతి రెడ్డి, మహబూబ్, రమేష్, చంద్రశేఖర్ గౌడ్, చందం నరసింహులు, జంగయ్య, డిప్యూటీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ముక్కు పోగులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.